ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 25-9-2025 సంపుటి : 1 సంచిక :102 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## మరో ఏడాది అణ్వస్త్ర పరిమితికి కట్టుబడతాం: పుతిన్

అమెరికాతో కుదుర్చుకున్న అణ్వాయుధాల పరిమితికి మరో ఏడాదిపాటు కట్టుబడి ఉంటామని రష్యా ప్రకటించింది.



మాస్కో: అమెరికాతో కుదుర్చుకున్న అణ్వాయుధాల పరిమితికి మరో ఏడాదిపాటు కట్టుబడి ఉంటామని రష్యా ప్రకటించింది. 2026 ఫిబ్రవరి 5తో ప్రస్తుత ఒప్పందం ముగియబోతున్న నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం ఈ ప్రకటన చేశారు. దీనిని అమెరికా కూడా పాటించాలని కోరారు. 2010లో కుదిరిన 'న్యూ స్టార్ట్' మిగతా 2లో

## పాలస్తీనా దేశం అనేదే ఉండదు

ఇకపై పాలస్తీనా దేశం ఏర్పాటును అంగీకరించబోమని ఇజ్రాయెల్ ప్రకటన

ప్రధాని నెతన్యాహు కార్యాలయం అధికారికంగా వెల్లడి

తమ భూభాగంలో ఉగ్రవాద రాజ్యాన్ని ఏర్పాటు చేయనివ్వబోమన్న ఇజ్రాయెల్



పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. జోర్డాన్ నదికి పశ్చిమ ప్రాంతంలో పాలస్తీనా దేశం అనేదే ఉండబోదని తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం మిగతా 2లో

## ఇలాంటి ప్రభుత్వం ఉంటే ఎంత? ఊడితే ఎంత?

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక పోస్టు పెట్టారు. "ఆదలేక మద్దెల ఓడు అన్నట్లుంది కూటమి ప్రభుత్వ పనితీరు. యూరియా సకాలంలో ఇవ్వడం చేతకాక రోగాల పేరుతో రైతులను నిందించడం సిగ్గుచేటు.



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక పోస్టు పెట్టారు."ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుంది కూటమి ప్రభుత్వ పనితీరు. యూరియా సకాలంలో ఇవ్వడం చేతకాక రోగాల పేరుతో రైతులను నిందించడం సిగ్గుచేటు. రాష్ట్రంలో యూరియా కొరత తీరేదెన్నడు.. రైతుల పంట పండేదెన్నడు? యూరియా అందించలేని మిగతా 2లో

## 9,600 స్కూళ్లలో తరగతికో టీచర్..

# దేశంలోనే ఇది రికార్డ్

దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో అమలు కాలేదు

ప్రభుత్వం నుంచి చాగంటి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యం

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై శాసనమండలిలో వాడివేడి చర్చ

వైసీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన మండలి ఛైర్మన్

విద్యార్థుల్లో నైతిక విలువల పెంపునకు చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా నియామకం

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ అంశం కోర్టు పరిధిలో ఉందని వెల్లడి

వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు: మంత్రి లోకేశ్

గత ప్రభుత్వం రూ.4000 కోట్ల బకాయిలు పెట్టిందన్న మంత్రి లోకేశ్

కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1200 కోట్లు విడుదల చేశామని వెల్లడి

మిగిలిన బకాయిలు 3 నెలల్లో చెల్లిస్తామని హామీ

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 9,600 ప్రాథమిక పాఠశాలల్లో 'తరగతికి ఒక ఉపాధ్యాయుడు' విధానాన్ని అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో ఈ ఘనత సాధించలేదని ఆయన స్పష్టం చేశారు.

విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు.

ఈ సందర్భంగా చాగంటి నిస్వార్థ సేవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

"చాగంటి గారు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు.

"చాగంటి గారు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు. కనీసం ఫోన్ గానీ, వాటర్ బాటిల్ గానీ స్వీకరించడం లేదు. ఆయన రూపొందించిన అద్భుతమైన పుస్తకాలను ప్రింట్ చేసి విద్యార్థులకు అందిస్తున్నాం" అని లోకేశ్ ప్రశంసించారు.



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 9,600 ప్రాథమిక పాఠశాలల్లో 'తరగతికి ఒక ఉపాధ్యాయుడు' విధానాన్ని అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ మిగతా 2లో

## డ్రిప్ ఇరిగేషన్ తానే తెచ్చానని చంద్రబాబు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు



- చంద్రబాబు రైతు వ్యతిరేకి అంటూ కాకాణి విమర్శ
- రాష్ట్రంలో తీవ్రమైన యూరియా కొరత, బ్లాక్ మార్కెట్‌పై ఆందోళన
- గిట్టుబాటు ధరల్లేక రైతులు అల్లాడుతున్నారని ఆవేదన
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఏమాత్రం ఇష్టం లేదని, ఆయనో రైతు వ్యతిరేకి అని మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి మర్శించారు. మిగతా 2లో

## ఆవ భూముల కుంభకోణం.. విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు



- ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏపీ గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణంపై శాసనసభ ప్రశ్నోత్తరాల్లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

అమరావతి: ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రకారం మిగతా 2లో

## చీకటి జీవోల సంస్కృతి

# మా ప్రభుత్వానికి లేదు

నేను కూడా కోర్టుకు హాజరయ్యా

ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులపై గత వైకాపా ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని హోంమంత్రి అనిత అన్నారు.

పోలీసు, లా డిపార్టుమెంట్‌తో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.



అమరావతి: ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అంగన్వాడీలు, ఆశావర్కర్లు మిగతా 2లో

## దీని ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరుకుంటాయి

జీఎస్టీలో కొత్త సంస్కరణలు విప్లవాత్మక అడుగు

దేశంలో జీఎస్టీ (వస్తు సేవల పన్ను) కొత్త శ్లాబులు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు.

జీఎస్టీ సంస్కురణలు సరళమైన, పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగుగా అభివర్ణించారు.



దేశంలో జీఎస్టీ (వస్తు సేవల పన్ను) కొత్త శ్లాబులు సోమవారం నుంచి అమల్లోకి మిగతా 2లో

## తెలంగాణ భవన్ ఇప్పుడు జనతా గ్యారేజ్.. ఏ సమస్యలైనా తీసుకురండి



- ఇప్పటి నుండి ఇది తెలంగాణ భవన్ కాదు.. జనతా గ్యారేజ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు.
- ఎవరికి ఏ సమస్యలు ఉన్నా ఇక్కడికి రావొచ్చు.. ఇక్కడ న్యాయవాదులు ఉంటారు వాళ్ళకు మీ సలహాలు చెప్పి, సహాయం పొందొచ్చని హామీ ఇచ్చారు.

ఇప్పటి నుండి ఇది తెలంగాణ భవన్ కాదు.. జనతా గ్యారేజ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిగతా 2లో

## రేషన్ డీలర్ల జీవితాలతో

# చెలగాటం దుర్మార్గం

22 నెలలు గడుస్తున్నా హామీలపై నేటికీ అతీగతీ లేదు

మాటలు తప్ప చేతలు లేని కోతల ప్రభుత్వం ఇదే

రేషన్ డీలర్ల వయో పరిమితిని రూ.40 నుంచి రూ.50 ఏళ్లకు పెంచాం

ఎన్నికల ముందు కాంగ్రెస్ తమకు ప్రతి నెలా రూ.5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రేషన్ డీలర్లు ఆందోళన బాటపట్టిన విషయం తెలిసిందే.

అధికారంలోకి వచ్చాక రేషన్ కమీషన్ బకాయిలు విడుదల చేయకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో రేషన్ డీలర్ల వ్యథపై మాజీ మంత్రి హరీశ్‌రావు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ట్వీట్ చేశారు.

నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గమని అన్నారు.

నిరుపేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల తీరుతో వస్తులుండే పరిస్థితి రావడం శోచనీయమని కామెంట్ చేశారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ తమకు ప్రతి నెలా రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రేషన్ డీలర్లు ఆందోళన బాటపట్టిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చాక రేషన్ కమీషన్ బకాయిలు మిగతా 2లో

కమీషన్ చెల్లించడమే కాదు.. కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని పేర్కొన్నారు. రేషన్ డీలర్ల వయో పరిమితిని రూ.40 నుంచి రూ.50 ఏళ్లకు పెంచామని అన్నారు.



## 'ఓట్ చోరీ'పై ప్రజల్లో చైతన్యం తేవాలి



- 'ఓట్ చోరీ' అంశంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు.
- రాష్ట్ర టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఆమె పాల్గొన్నారు. మిగతా 2లో

## మరో ఏడాది అణ్వస్త్ర పరిమితికి కట్టుబడతాం: పుతిన్

ఒప్పందాన్ని ముగించేస్తే విపరిణామాలకు దారితీసి అణ్వాయుధాలకు ఆజ్యం పోసే అవకాశం ఉంటుందని టెలివిజన్ ప్రసంగంలో పేర్కొన్నారు. "వ్యూహాత్మక ఆయుధాల పోటీపరంగా కవ్వింపులకు అడ్డుకట్టవేసి, ఆమోదనీయ స్థాయిలో సంయమనాన్ని పాటించాల్సి ఉంది. దానికోసం మునుపటి ఒప్పందంపై యథాతథస్థితి కొనసాగడమే సబబు అని భావిస్తున్నాం. ఆ తర్వాత పరిస్థితిని సమీక్షించి.. స్వచ్ఛందంగా పాటిస్తున్న స్వీయ నియంత్రణపై ఒక నిర్ణయానికి వస్తాం. అమెరికా కూడా ఇలాగే ఆచరించి, సంయమనానికి భంగం కలిగించని రీతిలో చర్యలు చేపడుతుందని విశ్వసిస్తున్నాం. అమెరికా కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాల్సిందిగా మా సంస్థల్ని ఆదేశించాం. ముఖ్యంగా వ్యూహాత్మక ఆయుధాలపై నిఘా ఉంటుంది. అమెరికా క్షిపణి రక్షణ వ్యవస్థలు, అంతరిక్ష కార్యకలాపాలకు సన్నద్ధత సహా అన్నింటిపై కన్నువేసి ఉంచుతాం. అస్థిరపరిచేలా ఎవరైనా చర్యలు చేపడితే దానికి తగ్గ రీతిలో మేం స్పందిస్తాం. ఒప్పందాన్ని మేం గౌరవించడం వల్ల అమెరికాతో వ్యూహాత్మక చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. ద్వైపాక్షిక బంధాలు సాధారణీకరించేందుకు ఇతర చర్యలూ చేపడతాం" అని పుతిన్ చెప్పారు. అమెరికా, రష్యాల వద్ద గరిష్ఠంగా 1,550 అణు వార్‌హెడ్లు, 700 క్షిపణులు/ బాంబర్లు మాత్రమే ఉండాలని న్యూ స్టార్ట్ ఒప్పందం చెబుతోంది. అది ముగియవస్తుండటం, దాని కొనసాగింపుపై చర్చలు లేకపోవడంతో ఆయుధ నియంత్రణను కోరుతున్నవారిలో కలవరం వ్యక్తమవుతోంది. పౌర ప్రాంతాల్లో ప్రాణాంతక డ్రోన్లతో రష్యా, ఉక్రెయిన్ పరస్పరం డ్రోన్లదాడికి పాల్పడ్డాయి. ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకున్నాయి. ఐరాస సర్వ ప్రతినిధి సభలో ముమ్మర దౌత్య యత్నాలకు రెండు దేశాలూ సిద్ధమవుతున్నవేళ ఈ దాడులు చోటుచేసుకున్నాయి.

## పాలస్తీనా దేశం అనేదే ఉండదు

సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా వెల్లడించింది. పాలస్తీనా దేశ ఏర్పాటుకు అంతర్జాతీయంగా మద్దతు పెరుగుతున్న తరుణంలో ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన మారణహోమం తర్వాత, తమ దేశం మధ్యలో బలవంతంగా ఒక ఉగ్రవాద రాజ్యాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని నెతన్యాహు ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న దేశాలకు ఇది తమ నుంచి స్పష్టమైన సందేశం అని పేర్కొంది. ఈ నెలాఖరులో జరగనున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు నెతన్యాహు అమెరికా వెళ్లనున్నారు. ఈ పర్యటన నుంచి తిరిగి వచ్చాక దీనిపై పూర్తిస్థాయిలో స్పందిస్తామని, కీలక ప్రకటన ఉంటుందని ప్రధాని కార్యాలయం తెలిపింది.ఆసక్తికరంగా, ఈ పర్యటన సందర్భంగా వైట్‌హౌస్‌కు రావాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి నెతన్యాహుకు ఫోన్ కాల్ ద్వారా ఆహ్వానం అందింది. మరోవైపు, ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా దేశ ఏర్పాటుకు మద్దతుగా తీర్మానం ప్రవేశపెట్టేందుకు పలు దేశాలు ప్రయత్నిస్తున్న సమయంలో ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తున్నట్టు బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా ఇప్పటికే బాహాటంగా ప్రకటించాయి. గత ఏడాది అక్టోబర్‌లో హమాస్ జరిపిన దాడిలో అనేక మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోగా, 250 మందిని బందీలుగా తీసుకెళ్లారు. అప్పటి నుంచి హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గాజాపై భీకర దాడులు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.

## డ్రిప్ ఇరిగేషన్ తానే తెచ్చానని చంద్రబాబు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఏమాత్రం ఇష్టం లేదని, ఆయనో రైతు వ్యతిరేకి అని మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి మర్శించారు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం అగచాట్లు పడుతుంటే కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు పుణ్యం వల్లే రైతులు తీవ్ర నష్టాల ఊబిలో కూరుకుపోయారని ఆరోపించారు."గతంలో కంటే ఎక్కువ యూరియా తెచ్చామని చెబుతున్న ప్రభుత్వం, అది రైతులకు ఎందుకు అందడం లేదో చెప్పాలి. రైతులకు చేరాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్‌కు ఎలా తరలిపోతోంది? ఈ ప్రభుత్వ పెద్దలకు రైతుల కష్టాలు కనిపించడం లేదా?" అని నిలదీశారు. ధాన్యం కేవలం ఆల్కహాల్ తయారీకేనని, తినడానికి పనికిరాదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం సిగ్గుచేటని ఆయన అన్నారు.అసెంబ్లీలో చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనని కాకాణి కొట్టిపారేశారు. "1991లోనే రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్ ప్రారంభమైతే, 1995లో ముఖ్యమంత్రి అయిన తాను తెచ్చానని నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. దేశానికి కూడా తానే డ్రిప్ ఇరిగేషన్ పరిచయం చేశానని చెప్పడం హాస్యాస్పదం" అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిర్చి, పొగాకు, ఉల్లి, టమాటా రైతులు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జగన్ పాలనలో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నామని, పంటలకు ముందే ధరలు ప్రకటించి భరోసా ఇచ్చామని కాకాణి గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా సరిగా నిర్వహించలేని దిక్కుమాలిన స్థితిలో ఉందని విమర్శించారు. రైతుల కష్టాలను స్వయంగా చూపిస్తామని, తమతో కలిసి పొలాలకు వచ్చే దమ్ము ప్రభుత్వ పెద్దలకు ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. పశువులకు హాస్టళ్లు కట్టడం కాదని, పాల ధరకు గిట్టుబాటు ధర ఇస్తే చాలని హితవు పలికారు. రైతుల పక్షాన వైసీపీ పోరాటం కొనసాగుతుందని కాకాణి స్పష్టం చేశారు.

## ఆవ భూముల కుంభకోణం.. విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు

చర్యలు తీసుకుంటామని ఏపీ గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణంపై శాసనసభ ప్రశ్నోత్తరాల్లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. చాలా చోట్ల గత ప్రభుత్వం సెంటు భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సభ్యులు లేవనెత్తిన అంశాలపై మంత్రి పార్థసారథి సమాధానమిచ్చారు.అర్బన్ ప్రాంతాల్లోని ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు కేటాయించడంతో కొన్ని అభ్యంతరాలు వచ్చాయని మంత్రి చెప్పారు. గతంలో తెదేపా ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తిచేయకుండా బిల్లులను నిలిపివేసిందని.. రూ.900 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. కొత్తగా ఇల్లు నిర్మించుకునేవారికి యూనిట్ ధర పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. జగనన్న కాలనీల ఇళ్ల కోసం చేపట్టిన భూసేకరణలో అక్రమాలు జరిగాయని చెప్పారు.

## 'ఓట్ చోరీ'పై ప్రజల్లో చైతన్యం తేవాలి

'ఓట్ చోరీ' అంశంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. రాష్ట్ర టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్థానిక సంస్థలు సమీపిస్తున్న వేళ 'ఓట్ చోరీ'పై చేపడుతోన్న సంతకాల సేకరణ ప్రతి ఒక్కరూ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్నారు. అక్టోబర్ 15 నాటికి ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ పూర్తి కావాలన్నారు. లక్షలాదిగా సంతకాల సేకరణ చేసి ఆ కాపీలను ఏఐసీసీ కి పంపాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.రాహుల్ గాంధీ తో పాటు ఏఐసీసీ చేస్తున్న 'ఓట్ చోరీ' ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సైనికులు అంతా దన్నుగా నిలబడాలని పిలుపునిచ్చారు.

### తెలంగాణ భవన్ ఇప్పుడు జనతా గ్యారేజ్.. ఏ సమస్యలైనా తీసుకురండి

భరోసా ఇచ్చారు.ఎవరికి ఏ సమస్యలు ఉన్నా ఇక్కడికి రావొచ్చు.. ఇక్కడ న్యాయవాదులు ఉంటారు వాళ్ళకు మీ సలహాలు చెప్పి, సహాయం పొందొచ్చని హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో నల్గొండ, సూర్యాపేట జిల్లా, గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాల ఆర్ఆర్ఆర్ బాధితులు కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా హయంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో భూములు కోల్పోయిన రైతులను కేసీఆర్, మంత్రులు వెళ్ళి కలిసి ఒప్పించారని అన్నారు. రోజులు రోజులు చర్చించి, వారికి ఇల్లు, పరిహారం ఇచ్చి సముదాయించి ఒప్పించామన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు కూల్చివేతలు జరుగుతున్న దగ్గరికి వెళ్లడానికి మొహం చాటేశారని విమర్శించారు. రీజినల్ రింగ్ రోడ్డు బాధితుల పోరాటానికి మా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## ముస్లింలకు ఆ హక్కు లేదా?: ఒమర్ అబ్దుల్లా

"ఐ లవ్ ముహమ్మద్" అనే నినాదాన్ని వ్యతిరేకించే వారిది "దివాలాకోరు మనస్తత్వం" అంటూ జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ప్రవక్తపై ప్రేమను వ్యక్తం చేసే హక్కు ముస్లింలకు ఉందని, దానిని తప్పుబట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ నినాదంపై దేశవ్యాప్తంగా జరుగుతున్న వివాదంపై ఘాటుగా స్పందించారు.ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన బారావఫాత్ ఊరేగింపులో ఈ నినాదం తెరపైకి రావడం, ఆ తర్వాత దేశంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తలెత్తడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా తన అభిప్రాయాలను వెల్లడించారు. హిందూ, సిక్కు మతస్థులు తమ దేవతలు, గురువుల చిత్రాలు, నినాదాలతో తమ భక్తిని బహిరంగంగా ప్రదర్శించినట్లే, ముస్లింలు కూడా తమ విశ్వాసాన్ని చాటుకునే హక్కును కలిగి ఉంటారని ఆయన నొక్కిచెప్పారు."ముస్లింలు తమ ప్రవక్తపై ఉన్న ప్రేమతో 'ఐ లవ్ ముహమ్మద్' అని రాసుకుంటే ఎప్పుడు, ఎలా తప్పు అవుతుంది? ఇలాంటి విషయాలపై ప్రతికూలంగా స్పందించడం కేవలం మానసిక దివాలాకోరుతనం" అని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఈ నినాదం కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు, లాఠీ ఛార్జ్‌లు, అరెస్టులు జరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## 9,600 స్కూళ్లలో తరగతికో టీచర్.. దేశంలోనే ఇది రికార్డ్

ఇంత పెద్ద సంఖ్యలో ఈ ఘనత సాధించలేదని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.గత ప్రభుత్వ హయాంలో జీవో 117 కారణంగా కేవలం 1200 పాఠశాలల్లో మాత్రమే తరగతికో టీచర్ అందుబాటులో ఉండేవారని లోకేశ్ గుర్తుచేశారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సంఖ్యను 9,600కు పెంచిందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం లో విద్యార్థులు గ్యారెంటీగా నైపుణ్యం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

నైతిక విలువల కోసం చాగంటి సేవలు

విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా చాగంటి నిస్వార్థ సేవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "చాగంటి గారు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు. కనీసం ఫోన్ గానీ, వాటర్ బాటిల్ గానీ స్వీకరించడం లేదు. ఆయన రూపొందించిన అద్భుతమైన పుస్తకాలను ప్రింట్ చేసి విద్యార్థులకు అందిస్తున్నాం" అని లోకేశ్ ప్రశంసించారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ కమిటీ చట్టం-2019కి సంబంధించిన అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందని మంత్రి తెలిపారు. ఇక, ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ, బీసీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎక్కడైనా సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి చర్యలను ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జాతీయ విద్యా ప్రమాణాల సర్వే (న్యాస్) నివేదికను తీవ్రంగా పరిగణిస్తున్నామని, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని లోకేశ్ పునరుద్ఘాటించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై ఏపీ శాసనమండలిలో వాడివేడి చర్చ జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం ఏకంగా రూ.4,000 కోట్లు బకాయి పెట్టి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతోందని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ కోరుతూ వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించడంతో సభలో గందరగోళం మొదలైంది.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... వైసీపీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4,000 కోట్లకు చేరాయి. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు, ఆర్టీఎఫ్ కింద రూ.3,000 కోట్లు, ఎంటీఎఫ్ కింద మరో రూ.895 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. ఇంత భారీ మొత్తంలో బకాయిలు పెట్టిన మీరు ఇప్పుడు ఎలా మాట్లాడతారు?" అని నిలదీశారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024-25 సంవత్సరానికి గాను ఇప్పటికే రూ.1,200 కోట్లు విడుదల చేసిందని, మిగిలిన రూ.1,400 కోట్ల బకాయిలను రాబోయే మూడు నెలల్లోగా చెల్లిస్తామని స్పష్టం చేశారు.ఈ అంశంపై చర్చకు పట్టుబట్టిన వైసీపీ మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణపై లోకేశ్ విరుచుకుపడ్డారు. బీఏసీ సమావేశంలో ఈ అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. తమ డొల్లతనం బయటపడుతుందనే భయంతోనే అక్కడ ఈ విషయం లేవనెత్తలేదని ఆరోపించారు. విద్యా రంగంపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గతంలో విద్యా రంగంపై చర్చ జరుగుతుంటే బొత్స సహా ఇతర వైసీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనిపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని, సరైన ఫార్మాట్‌లో రావాలని సూచించారు.ఈ క్రమంలో బొత్స స్పందిస్తూ, సభలో పరుషపదాలు వాడొద్దని సూచించారు. దీనికి లోకేశ్ బదులిస్తూ.. తాను ఎవరినీ అగౌరవపరచలేదని, "బొత్స గారు" అనే సంబోధించానని స్పష్టం చేశారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, తాను వాడిన పరుషపదజాలం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను అందరినీ గౌరవిస్తానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.ఆదివాసీ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు మంది దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్టు భారీఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతోపాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం, గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ, జంపన్న వాగులో స్నానాలాచరించేందుకు అవసరమైన ఏ ర్పాట్లు చేయనున్నారు.మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగొద్దనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతి నిర్మాణం.. ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్‌ను వాడుతారు. ప్రముఖ స్థపతి, చరిత్రకారుడు ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది.

## రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం దుర్మార్గం

విడుదల చేయకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో రేషన్ డీలర్ల వ్యథపై మాజీ మంత్రి హరీశ్‌రావు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ట్వీట్ చేశారు. నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గమని అన్నారు. నిరుపేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయమని కామెంట్ చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందక వారు ఇబ్బందులు పడుతుంటే సర్కార్ మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు రూ.5 వేల గౌరవ వేతనంతో పాటు కమీషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా హామీలపై నేటికీ అతీగతీ లేదన్నారు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి ఇప్పుడు నట్టేట ముంచేస్తున్నారని ఫైర్ అయ్యారు. మాటలు తప్ప చేతలు లేని కోతల ప్రభుత్వం ఇదేనని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023లో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని అన్నారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమీషన్‌ను రూ.900 నుంచి రూ.1,400 పెంచామని గుర్తు చేశారు. నాడు ప్రభుత్వంపై రూ.139 కోట్ల అదనపు భారం పడుతున్నా.. రేషన్ డీలర్ల సంతోషం కోసం కేసీఆర్ ధీటైన నిర్ణయం తీసుకున్నారని హరీశ్ రావు కొనియాడారు.రాష్ట్రంలో 17 వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని హరీశ్ రావు తెలిపారు. కమీషన్ చెల్లించడమే కాదు.. కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని పేర్కొన్నారు. రేషన్ డీలర్ల వయో పరిమితిని రూ.40 నుంచి రూ.50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు రూ.5 వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపు ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్‌డీలర్లకు.. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని పేర్కొన్నారు.రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణం. అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు రూ. 5 వేల గౌరవ వేతనంతో పాటు కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో (08.08.2023) సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించాం. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను రూ. 900 నుంచి రూ. 1400లకు పెంచినం.

## చీకటి జీవోల సంస్కృతి మా ప్రభుత్వానికి లేదు

తదితరులపై గత వైకాపా ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని హోంమంత్రి అనిత అన్నారు.పోలీసు, లా డిపార్టుమెంట్‌తో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.సీపీఎస్ రద్దు కోరుతూ టీచర్లు ఆందోళనకు దిగితే 149 కేసులు పెట్టారని.. ఇప్పటి వరకు 80 శాతం కేసులను ఎత్తివేశామన్నారు. మిగిలినవాటినీ త్వరలో తొలగిస్తామన్నారు. 2019-24 మధ్య కాలంలో తప్పుడు క్రిమినల్ కేసుల పరిష్కారంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల్లో జనసేన ఎమ్మెల్సీ నాగబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.గత ప్రభుత్వం చాలా మందిపై అక్రమ కేసులు పెట్టిందని మంత్రి అన్నారు. అమరావతి రైతులు రాజధానిని కోరుకుంటే వందలాది మందిపై కేసులు పెట్టారన్నారు. గత ప్రభుత్వం తనపైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడితే కడప కోర్టుకు హాజరైనట్లు తెలిపారు. చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రికార్డులు, లా ప్రకారం కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీ కి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. నేటి ఉదయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడ్ శారీస్‌తో వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి. కాగా.. ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణలో గ్రూప్ ఫోటో, విజువల్ తీయించుకున్నారు.వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి 2024 మధ్యకాలంలో మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన తప్పుడు, అక్రమ కేసులపై శాసన మండలిలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని మండిపడ్డారు. తన పైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో కడప కోర్టు కు తాను హాజరయ్యానని ఆమె తెలిపారు. అన్ని కేసులను లా ప్రకారం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన టీచర్లపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామన్నారు. మిగిలిన కేసుల పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయంగా సమావేశమై కేసుల పరిష్కారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.

### దీని ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరుకుంటాయి

వచ్చిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. జీఎస్టీ సంస్కరణలు సరళమైన, పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగుగా అభివర్ణించారు. దీనివల్ల సాధారణ ప్రజలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ మేరకు 'ఎక్స్'లోని తన ఖాతాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోస్టు చేశారు. 'జీఎస్టీ సంస్కరణలు సరళమైన పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు దోహదపడతాయి. ప్రాథమికంగా కొన్ని ఫిర్యాదుల నిర్వహణలో లోపాలు ఉండవచ్చు. కానీ ఇది ఒక ప్రక్రియ. దీని ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరుకుంటాయని ఆశిస్తున్నాను. ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి.. మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది' అంటూ పేర్కొన్నారు.రాష్ట్రంలో 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం ఉరి వేస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫోన్ చేసినా 108 సర్వీసు రాకపోవడంతో పాడేరు సమీపంలోని ముల్లుమెట్టకు చెందిన నిండు గర్భిణిని ఆస్పత్రికి తరలించేందుకు ఆటోను ఆశ్రయించాల్సి వచ్చిందని, చివరకు అందులోనే ప్రసవం జరిగిందని.. వైద్యం అందక ఆటోలోనే శిశువు మరణించిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను జత చేసి చంద్రబాబు సర్కార్ అసమర్థతను నిలదీస్తూ వైఎస్ జగన్ 'ఎక్స్'లో తన ఖాతాలో సోమవారం పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే.. ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం ఉరి వేస్తోంది. నిండు గర్భిణిని ఆస్పత్రికి తరలించేందుకు 108 రాకపోవడంతో ఆటోను ఆశ్రయించాల్సి వచ్చింది. వైద్యం అందక ఆటోలోనే శిశువు మృతి చెందింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అంబులెన్స్‌లు, పట్టణ ప్రాంతాల్లో ఫోన్ చేసిన 15 నిమిషాల్లోగా 108 రావాలనే నిబంధన ఉంటే.. దాన్ని అధిగమిస్తూ 12%-%14 నిమిషాల్లోనే చేరుకునేవి. గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే.. 16%-%17 నిమిషాల్లోనే వచ్చేవి. గిరిజన ప్రాంతాల్లో 30 నిమిషాల్లో చేరుకోవాలనే నిబంధన ఉంటే దాన్ని కూడా అధిగమిస్తూ 22.12 నిమిషాల్లోనే చేరుకుని 108లు సేవలందించాయి. మరి ఇప్పుడు ఎందుకు చేరుకోవడం లేదు? ఫోన్ చేసినా ఎందుకు రావడంలేదు? ప్రభుత్వం అన్నది పనిచేస్తేనే కదా! కలెక్షన్ల మీద మినహా ప్రజల పట్ల ధ్యాస ఉంటే కదా? కష్టంగా ఉన్న ప్రతి అభివృద్ధి పనినీ గాలికి వదిలేయడం కాంగ్రెస్‌కు ఉన్న సహజ సిద్ధమైన అలవాటని ప్రధాని మోదీ ఆరోపించారు. ఆ పార్టీకి ఉన్న ఈ అలవాటు ఈశాన్య రాష్ట్రాలకు గణనీయంగా హాని కలిగించిందని ఆయన అన్నారు.మోదీ అరుణాచల్ ప్రదేశ్‌లో రూ.5,125.37 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు.

## ఇలాంటి ప్రభుత్వం ఉంటే ఎంత? ఊడితే ఎంత?

కూటమి ప్రభుత్వం ఉంటే ఎంత? ఊడితే ఎంత?. యూరియా కొరతపై కూటమి ప్రభుత్వం చెప్తున్నవన్నీ కుంటి సాకులు. యూరియా ఎక్కువగా వాడుతున్నారని, క్యాన్సర్‌కి కారణం అవుతున్నారని, రాష్ట్రంలో టాప్-5లో క్యాన్సర్ రోగం ఉందని, ఏడాదికి ఒకే సారి వరి సాగు చేయాలని, యూరియా వాడుకుంటే 800 రూపాయలు ఇస్తామని, అసెంబ్లీ వేదికగా రైతులకు ఉచిత సలహాలు ఇవ్వడం నిజంగా హాస్యాస్పదం. రైతు సంక్షేమమే అజెండా అని చెప్పుకొనే కూటమి ప్రభుత్వం యూరియా సరఫరాలో చేతులెత్తేసింది.ధాన్యాగారానికి అన్నపూర్ణ లాంటి రాష్ట్ర రైతులకు వ్యవసాయంపై నీతులు నేర్పడం కూటమి ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం. యూరియా ఎక్కువ చల్లి రైతులు పండించే బియ్యం తినడానికి పనికిరావనడం రాష్ట్ర రైతాంగాన్ని అవమానించినట్లే. ఖరీఫ్ సీజన్‌లో 14 లక్షల హెక్టార్లలో వరి సాగువుతుంటే ఎంత యూరియా అవసరమో తెలియదా? రైతు సేవా కేంద్రాల వద్ద అన్నదాతల అగచాట్లు కనిపించడం లేదా? రాష్ట్రానికి రావలసిన యూరియా 6.65 లక్షల మెట్రిక్ టన్నుల కోటాలో ఇంకా లక్ష టన్నులు ఇవ్వకుండా కేంద్రం చోద్యం చూస్తుంటే.. మోడీని నిలదీసే దమ్ములేని మీరు రైతులదే తప్పు అన్నట్లు మాట్లాడటం నిజంగా బాధాకరం. ఉచిత సలహాలు పక్కన పెట్టి తక్షణం రాష్ట్ర రైతులకు సరిపడా యూరియా అందించండి. ఆ తర్వాత చేపట్టే సంస్కరణల మీద అవగాహన కల్పించండి" అని ట్వీట్‌లో షర్మిల పేర్కొన్నారు.

అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించేలోపే కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె అన్నారు. "బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని కవిత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కాగా, ఆమె మంగళవారం మంచిర్యాల జిల్లాలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కూడా ఆమె పాల్గొన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికరపెట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులను మరోసారి దగా చేసిందని ట్వీట్‌లో పేర్కొన్నారు.'2024-25 సంవత్సరానికి 69.01 మీ బొగ్గు ఉత్పత్తి చేయడంతో సింగరేణికి రూ.6వేల కోట్ల నికర లాభాలు వస్తాయని చెప్పారు. సింగరేణి కార్మికులకు సంస్థ లాభాల్లో 34 శాతం వాటా ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది.. ఈ లెక్కన సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ రూపేణా రూ.2,040 కోట్లు ఇవ్వాల్సి ఉంది. తీరా ఇప్పుడు చూస్తే ప్రభుత్వం ఏవేవో సాకులు చెప్పి కార్మికులకు ఇచ్చే లాభాల బోనస్‌ను రూ.819 కోట్లకు తగ్గించింది. రూ.2,040 కోట్లు చెల్లించాల్సిన స్థానంలో రూ.819 కోట్లు మాత్రమే ఇస్తోంది. సంస్థ విస్తరణ మంచిదే కానీ కార్మికుల శ్రమను దోపిడీ చేయడం ఏమాత్రం సరికాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ కార్మిక వ్యతిరేకమే అన్నది ఈ చర్యతో స్పష్టం అయ్యింది.

# జీఎస్టీ సంస్కరణలు పేద మధ్యతరగతి ప్రజలకు వరం



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు అయిన ఎం.సుబ్బయ్య, దేశావ్యాప్తంగా సామాన్యులకు మేలు కలిగేలా ప్రభుత్వం జిఎస్టి స్లాబ్ లలో చేసిన తగ్గింపుల గురించి మాట్లాడుతూ, ముఖ్యంగా "ప్రజారోగ్య రంగంలో 18% నుంచి 0% కి తగ్గించడమనేది పేద మధ్యతరగతి ప్రజలకు నిజమైన ఒక వరమని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఇందుమూలంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుయజేస్తున్నామన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు ఈ నిర్ణయంతో సంతోషం వ్యక్తం చేసుకుంటున్నారని, గతంలో 5%, 12%, 18%, 28% గా ఉన్న నాలుగు స్లాబ్ ల జీఎస్టీని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండు స్లాబ్ లుగా పునర్వ్యవస్థీకరించిందని, దీనివలన ముఖ్యంగా నిత్యవసర వస్తువులపై 0% మరియు 5% జీఎస్టీ అమలులోకి వచ్చినందు చేత, పేద ప్రజలు జీవన విధానం లొ సులభతరంగా ఉంటుందన్నారు. అదేవిదంగా ప్రజలకు హాని కలిగించే ఉత్పత్తులపై 40% జీఎస్టీ విధించబడినాదాన్ని కూడ సమర్థించారు. విదేశీ వస్తువులు వద్దు - స్వదేశీ వస్తువులు ముద్దు అని ఈ సందర్భంగా ఎం.సుబ్బయ్య అన్నారు.

# ఇంటివద్దకే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ఏర్పేడు, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి అయిన బొజ్జల రిషితా రెడ్డి ఏర్పేడు మండల పరిధిలోని పేద కుటుంబాల ఇళ్ల వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ 4,79,050/- రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసి, చేయూతనందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

**లబ్ధిదారుల వివరాలు:**

1. మునెమ్మ (పాతవీరాపురం) 60,000/-2. ఆర్. సరోజమ్మ (కందాడు) 58,835/-3. తమ్మి రెడ్డి తిరుపాల్ రెడ్డి (అంజిమెడు) 30,000/-4. పల్లం తిరుమలేష్ (పల్లం) 30,000/-5. మేకలత్తూరి చెంగముని రెడ్డి (ఇసుక తాగేలి) 56,585/-6. ఎస్. రాధమ్మ (సదాశివాపురం) 66,010/-7. టి. కుసుమ 23,400/-8. బి. వెంకటముని (కందాడు) 43,184/-9. టి. మంగయ్య (పాతవీరాపురం) 24,320/-10. ఎస్. పెంచులయ్య (మెర్లపాక) 80,635/-

# వాసుదేవ నాయుడుని సన్మానించిన చింతా రాజేంద్ర



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన చింతా రాజేంద్రకి, చిత్తూరు ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి అయిన ఉన్నం వాసుదేవ నాయుడు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ చింతా రాజేంద్ర మాట్లాడుతూ నాకు రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం రావడానికి కృషి చేసిన ఉన్నం వాసుదేవ నాయుడుని కూడ ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మూరు సురేష్, గంధం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి బలిజ జీ.ఓ రద్దు చేయాలని బలిజసేన డిమాండ్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



శ్రీకాళహస్తి మండల తహసీల్దార్ (యమ్.ఆర్.ఓ) కార్యాలయంలో బలిజసేన ఆధ్వర్యంలో గిరి బలిజ అనే జీ.ఓ ని రద్దు చేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ బలిజసేన అధ్యక్షులు అయిన కుప్పాల వెంకటేష్ (డుమ్ము రాయల్) ఆధ్వర్యంలో బలిజసేన నాయకులు ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే బలిజ, కాపు వర్గాలు సమాజంలో రిజర్వేషన్లు లేకుండా రాజకీయంగా, సామాజికంగా చాలా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నామని, అలాంటి సమయంలో దొమ్మరి కులానికి "గిరి బలిజ" అనే పేరును ఇవ్వడం ద్వారా బలిజలను అవమానిస్తున్నారని వాపోయారు. అలాగే మేమేమి దొమ్మరి కులానికి వ్యతిరేకం కాదని, వారికి గౌరవప్రదమైన వేరే పేరు కేటాయించాలని కోరుతున్నామని, ఒకవేల ప్రభుత్వం నుండి స్పందన రాకుంటే మాత్రం ఇకపై రాష్ట్రవ్యాప్తంగా బలిజసేన, కాపు సంఘాలు ఈ జీ.ఓ ని రద్దు చేసేవరకు అవసరమైతే ఉద్యమాలు కూడ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని కుప్పాల వెంకటేష్ హెచ్చరించారు. తరువాత యమ్.ఆర్.ఓ కూడ, ఈ సమస్యను పై అధికారులకు నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు సిద్ధులు ప్రసాద్, భాస్కర్, నరేంద్ర, బలిజసేన నియోజకవర్గ ఉపాధ్యక్షులు రమణ, మురళి, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు జాజాల ముని, పట్టణ ప్రధాన కార్యదర్శి రమణతో పాటు అనిల్, సతీష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలు

**- సేవా సభ్యులకు లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు**



సింగరేణి :ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు, సేవ ప్రెసిడెంట్ జి. మధురవాణి సూచనల మేరకు బుధవారం రోజున కొత్తగూడెం ఏరియాలోని రామవరం సేవా సభ్యులకు, రుద్రంపూర్ సేవా సభ్యులకు, ధన్బాద్ సేవా, గౌతంపూర్ సేవా సభ్యులకు అలాగే లేడీస్ క్లబ్ సభ్యులకు వివిధ రకాల ఆటల పోటీలను ప్రారంభించి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి విచ్చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలలో భాగంగా ఈ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలలో గెలుపొందిన వారికి తేదీ 27 సెప్టెంబర్ సాయంత్రం 06:30 గంటలకు ప్రగతివనం నందు నిర్వహించే ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలలో బహుమతులు బహూకరించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే తేదీ. 27 సెప్టెంబర్ న జరిగే ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలకు ఉద్యోగులు, మహిళలు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనుటకు వచ్చిన సింగరేణి సేవ సమితి సభ్యులకు లేడీస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు తో పాటు పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీతా మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, లేడీస్ క్లబ్ మహిళలు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి ని సన్మానించిన బిజెపి నేతలు పుల్లెల పవన్ కుమార్ , సొల్లు అజయ్ వర్మ



గన్నేరువరం మండల ప్రజల రవాణా కష్టాలు తీర్చడం కోసం తన వంతు కృషిచేసి , మానేరు వాగు పై వంతెన కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కృషిచేసిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను కరీంనగర్ లోని మహాశక్తి దేవాలయం వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్ కుమార్, సొల్లు అజయ్ వర్మలు సన్మానించారు. గన్నేరువరం మండల ప్రజల చిరకాల వాంఛ మానేరు వాగుపై వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయాలనే సంకల్పంతో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఉన్నారని, ఆ దిశలోనే స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో రూ. 77 కోట్ల నిధులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సాధించి వంతెన నిర్మాణ పనులకు మోక్షం కల్పించారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం , అప్పటి ఎమ్మెల్యే వంతెన నిర్మాణం కోసం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని, నేడు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు పుల్లెల పవన్, సొల్లు అజయ్ వర్మలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలు వేరైనా ప్రజల సమస్యల పరిష్కారం కోసం , అభివృద్ధి పనుల కోసం ఎలాంటి భేషజాలకు పోకుండా నాయకులు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చినప్పుడే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని వారు ఈ సందర్భంగా చెప్పారు.

# సింగూరు ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద నీరు

**- దిగువకు 68161 క్యూసెక్కుల నీటిని 8 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న ప్రాజెక్టు అధికారులు**

**- నీటి విడుదలతో నీట మునిగిన పంట పొలాలు- ఆగమైన రైతులు**



జిల్లాలోనే పెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29. 917 టిఎంసిలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 16. 617 టిఎంసిల నీరు నిల్వ ఉంది ఇటీవల ప్రాజెక్టు ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాలకు సింగూరు ప్రాజెక్టులోకి ప్రాజెక్టు ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాలకు సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరదలు రావడంతో ప్రాజెక్టులోకి భారీ ఎత్తున నీరు రావడంతో అట్టి ప్రాజెక్టు అధికారులు రాత్రి పగలు తేడా లేకుండా అనుక్షణం గంట గంటకు ఎగువ భాగం నుండి వచ్చే నీటిని పరిశీలిస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు కు ప్రమాదం పొంచి ఉన్నందున ప్రాజెక్టులో కేవలం 16 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ ఉంచుతున్నారు. అంతకుమించి వచ్చే నీటిని ఎనిమిది గేట్ల ద్వారా సుమారు 68161 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. అంతేకాకుండా సింగూరు ఎడమ కాలువ ద్వారా అనునిత్యం 120 వేల క్యూసెక్కులన్నిటిని వ్యవసాయానికి అందిస్తున్నామని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు కావున ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న మంజీరా నది పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరిస్తున్నారు ముఖ్యంగా రైతులు మత్స్యకారులు గొర్ర కాపరులు మంజీరా నది వైపు వెళ్ళవద్దని హెచ్చరిస్తున్నారు దీంతో మంజీరా నది పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. సింగూర్ ప్రాజెక్ట్ ను పరిశీలించడానికి గోదావరి రిజర్వాయర్ మేనేజ్మెంట్ బోర్డ్ మెంబర్ లు సందర్శించారు. అనంతరం వారు సింగూర్ ప్రాజెక్టు వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించారు. ప్రాజెక్టు వద్ద పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని అధికారులకు సూచించారు.

# అశ్వారావుపేట మండల బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆ పార్టీ నేతలు జీఎస్టీ స్లాబ్ తగ్గింపు చారిత్రాత్మక నిర్ణయం అని మోదీ ని కొనియాడారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటోందని ముఖ్యంగా సాధారణ వస్తువులు, నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గడంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,చిన్న వ్యాపారులకైతే ఇది బంగారు అవకాశమని నెక్స్ట్ జెన్ జీఎస్టీ ప్రచార కమిటీ జిల్లా కో కన్వీనర్ బండారు చంద్రశేఖర్ అన్నారు. సమావేశంలో మాట్లాడుతూ 2017లో వస్తు సేవల పన్ను జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా పన్ను వ్యవస్థలో పెద్ద మార్పు వచ్చిందని కానీ కొంతమంది వినియోగదారులు,వ్యాపారులు అధిక పన్నుల భారం అనుభవించారని అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 2025లో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్‌లను తగ్గించిందని మొదటగా,నిత్యావసర వస్తువుల ధరలు,కూరగాయలు, ఆహార పదార్థాలు, గృహ అవసరాల వస్తువులు తక్కువ ధరలకు లభిస్తాయని తద్వారా ప్రతి కుటుంబం తమ నెలవారీ బడ్జెట్‌లో ఊరట పొందుతుందని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఇది పెద్ద ఉపశమనం. ఖర్చులు తగ్గి, పొదుపు చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెట్ట వెంకటేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్విటి కొండ,మండల ప్రధాన కార్యదర్శులు రాయుడు ఆంజనేయులు, పమిడి లక్ష్మీనారాయణ,మండల ఉపాధ్యక్షులు జల్లిపల్లి అరవింద్,మండల కార్యదర్శులు శీమకుర్తి తాతా శ్రీనివాసరావు,మేడవరపు కృష్ణ చైతన్య,శీమకుర్తి సుబ్బారావు,మండల కార్యవర్గ సభ్యులు పమిడి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దు ఆద్వర్యంలో ఓ జీ సందడి

**- పవన్ కళ్యాణ్ కటౌట్ తో భారీ బైక్ ర్యాలీ**




**కావలి: గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓ జి చిత్రం విడుదల సందర్భంగా నెల్లూరు జిల్లా కావలిలో జనసేన నాయకులు సిద్దు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కావలి స్థానిక ట్రంకు రోడ్డు లోని భాష్యం స్కూల్ వద్ద నుంచి బృందావనం కళ్యాణ మండపం వరకు,అక్కడ నుండి మానసా థియేటర్ వరకు వేలాది మంది అభిమానులతో ర్యాలీ కొనసాగింది. ట్రాక్టర్ లో పవన్ కళ్యాణ్ కటౌట్ ను ఏర్పాటు చేసి ఓజీ ఓజీ అంటూ అభిమానులు కేరింతలు చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు విడుదలవుతున్న

# పవన్ ఓజి

### మిరాయ్ థియేటర్ల ఓజి సందడి

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

# సైయూరా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

## శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన




ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.



## సాయిపల్లవికి కలైమామణి పురస్కారం

తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుథ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.

### 'కూలీ' విషయంలో నిరుత్సాహపడ్డా కానీ..

## - రెబా మోనికా జాన్

'కూలీ' సినిమా విడుదలకు ముందు ఒకలా, విడుదల తర్వాత మరోలా మాట్లాడుతున్నారంటూ నటి రెబా మోనికా జాన్ ను పలువురు సినీ అభిమానులు నెట్టింట విమర్శిస్తున్నారు. ఆ మూవీ రిలీజ్‌కు ముందు చేసిన వ్యాఖ్యలు గుర్తులేవా? అంటూ సంబంధిత వీడియోను పోస్టు చేస్తున్నారు. రెబా మంగళవారం రాత్రి ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఆ క్రమంలోనే 'కూలీ'లో ఆమె పోషించిన పాత్ర గురించి మాట్లాడుతూ.. "కొన్ని సార్లు మనం అనుకున్నవి జరగవు. నేను ఆశించిన స్థాయిలో ఆ పాత్ర తెరకెక్కలేదు. ఆ విషయంలో నిరుత్సాహపడ్డా. కానీ, రజనీకాంత్



కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది" తెలిపారు.ఈ కామెంట్స్‌కు సంబంధించిన పోస్టులు ఎక్స్‌లో వైరల్‌గా మారాయి. మోనికా పాల్గొన్న ఆ మూవీ ప్రమోషనల్ వీడియోను పోస్టు చేసిన పలువురు.. అప్పుడు ఒకలా, ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని కామెంట్లు పెడుతున్నారు. 'కూలీ'లో నటించే అవకాశాన్ని తానే అడిగానని, అది పెద్ద రోల్ కాదని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ చెప్పారని మోనికా వెల్లడించడం ఆ వీడియోలోని సారాంశం. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రమిది. ఇందులో శ్రుతి హాసన్ ఇద్దరు సిస్టర్స్‌లో ఒకరిగా నటించారు రెబా. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్రలాంటి అగ్ర నటులు ఇందులో భాగమైన సంగతి తెలిసిందే. ఆగస్టులో బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో స్ట్రీమింగ్ అవుతోంది.


## సందీప్ వంగా చిత్రంలో అనంతిక!

'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. త్వరలో ఆయన ప్రభాస్‌తో 'స్పిరిట్' సినిమాని పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే మరోవైపు ఆయన నిర్మాతగానూ ఓ చిన్న సినిమాకి శ్రీకారం చుట్టే ప్రయత్నాల్లో ఉన్నారు. తన సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్‌పై రూపొందనున్న ఆ ప్రాజెక్ట్‌తో వేణు అనే కొత్త దర్శకుడు తెరకు పరిచయం కానున్నట్లు తెలుస్తోంది. నాయికగా '8 వసంతాలు' ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ ఖరారైనట్లు సమాచారం. ఇది తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథగా ఉండనుందని.. హీరోగా 'మేం ఫేమస్' ఫేమ్ సుమంత్ ప్రభాస్ కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



## నేను ఏడాదికి 125 రోజులు సెలవు తీసుకుంటా.. అదెలాగంటే! - అక్షయ్‌కుమార్

బాలీవుడ్‌లో వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించే నటుల్లో అక్షయ్‌కుమార్ ఎప్పుడూ ముందుంటారు. ఏడాదికి కనీసం మూడు లేదా నాలుగు సినిమాలతో ప్రేక్షకులను పలకరిస్తారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన నటుడిగానూ ఆయనకు పేరుంది. నిత్యం షూటింగ్స్ బిజీగా ఉండే అక్షయ్ దినచర్య ఎలా మొదలవుతుంది? అసలు ఆయన సెలవులు ఎప్పుడు తీసుకుంటారు? అన్న ఆసక్తికర విషయాలను తాజాగా ఓ షోలో పంచుకున్నారు."నేను కూడా అందరిలానే సెలవులు తీసుకుంటా. ఏడాదిలో అవి 125 రోజులు ఉంటాయి. అది ఎలాగో చెబుతాను చూడండి. సంవత్సరంలో 52 ఆదివారాలు, 40 రోజుల వేసవి విహారయాత్ర, క్రిస్మస్‌కు 12 రోజులు, దీపావళికి 3 రోజులు. ఇవి కాకుండా ప్రతి మూడు నెలలకు కుదిరితే ఓ వారం పాటు విశ్రాంతి తీసుకుంటా. మనందరికీ రోజుకి 24 గంటలు, ఏడాదికి 365 రోజులే ఉంటాయి. ఇక్కడ అత్యంత ముఖ్యమైన విషయమేంటో తెలుసా జీవితమంటే ఏమీ లేదు సమయాన్ని సరిగ్గా నిర్వహణ చేసుకోవడమే. ఈ విషయంలో నేను ఎవరికీ ఉపన్యాసాలు ఇవ్వాలనుకోవడం లేదు. కానీ, మీకు ఒక్క విషయం మాత్రం చెప్పగలను. వీలైనంత వరకూ నిరాడంబరంగా ఉండండి. జీవితాన్ని జటిలం చేసుకోవద్దు. ఒత్తిడి జోలికి పోవద్దు. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడిని అనేది అత్యంత ప్రమాదకరం"



"కొందరు వ్యక్తులు ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. మరికొందరు అటు ఇంట్లో వారితో ఇటు, స్నేహితులతో సరైన సంబంధ బాంధవ్యాలు లేక ఇబ్బంది పడుతుంటారు. నేను 24మందితో కలిసి చిన్న బెడ్‌రూమ్‌లో ఉండేవాడిని. మీ జీవితాన్ని సాధ్యమైనంత వరకూ సరళతరం చేసుకోండి. సంతోషంగా ఉండమని దేవుడు మనల్ని భూమ్మీదకు పంపాడు. ఎందుకంటే ఈ భూమి కూడా స్వర్గానికి ప్రతిరూపం" అని అక్షయ్ చెప్పుకొచ్చారు. ఇటీవల 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో ప్రేక్షకులను పలకరించారు. ఈ ఏడాది అక్షయ్ నుంచి వచ్చిన ఐదో చిత్రమిది. ఇప్పటివరకూ రూ.59 కోట్లు వసూలు చేసింది. ఇక 2025లో 'స్కైఫోర్స్', 'కేసరి: చాప్టర్2', 'హౌస్‌ఫుల్5', 'కన్నప్ప' చిత్రాలతో అక్షయ్ అలరించారు.